సమాచారం

హఫీజ్‌పేట్ : విద్యుత్ అధికారుల నంబర్లు
చందానగర్ ఏడీఈ శ్యాంరావు :8332872962
హఫీజ్‌పేట్ సబ్‌స్టేషన్ ఏఈ ఇంద్రసేనారెడ్డి : 8985564147
చందానగర్ సబ్‌స్టేషన్ ఏఈ రాజేందర్ : 9440813167
వేమనకాలనీ సబ్‌స్టేషన్ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి : 8985564919
తారానగర్ సబ్‌స్టేషన్ ఏఈ సుమన్ : 9440156725
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 24/7 : 9490153510

మియాపూర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఫోన్ నంబర్లు :.
ట్రాఫిక్ సీఐ బిల్లా కిరణ్‌కుమార్ : 9491039172
ఆర్ఐ సురేష్ : 9490617353
ఎస్ఐ రమేష్ : 9491039162
ఎస్ఐ సుభాష్ : 8712663542

చందానగర్ పోలీస్‌స్టేషన్ ఫోన్ నంబర్లు :.
ఎస్‌హెచ్‌ఓ డి.పాలవెల్లి : 9491039172
ఎస్ఐ నాగేశ్వర్‌రావు : 9010851257
ఎస్ఐ శ్రీధర్ : 8712663181
ఎస్ఐ సరితారెడ్డి : 7993183570
ఎస్ఐ రఘు : 8712663184
ఎస్ఐ రమేష్ : 9866859530
ఎస్ఐ కిష్టయ్య : 8712663275

శేరిలింగంపల్లి మండల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఫోన్ నంబర్లు :.
ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ : 8712658749
ఎస్ఐ వీరబాబు : 8121712155
ఎస్ఐ శ్రీనివాస్ : 9618688836

జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ –21 అధికారుల వివరాలు
ఉపకమిషనర్ వంశీకృష్ణ : 9491396877
ఏఎంసీ సురేష్ : 9989930462
సూపరింటెండెంట్, ఏఎంసీ విజయ్ : 9676684555
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ శ్రీకాంతి : 9701414306
టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రాజ్‌కుమార్ : 9121240325
ఏఎంహెచ్ఓ డాక్టర్ కార్తీక్ : 9640030445

కిటకిటలాడిన శివాలయాలు


జీపీఆర్ఏ క్వార్టర్స్‌లో చంద్రమౌళీశ్వరస్వామి వారికి ప్రత్యేక అలంకారం


శివసాయిక్షేత్రంలో కాశీవిశ్వేశ్వరునికి అన్నాభిషేకం

రాయదుర్గం/హఫీజ్‌పేట్: శివనామస్మరణతో శివాలయాలు మారుమ్రోగాయి. కార్తీకమాసం చివరి సోమవారంతో శివాలయాల్లో తెల్లవారు జామునుంచే ప్రత్యేక పూజలు, అర్చనలు, అష్టోత్తర పూజలు, అభిషేకాలు ,ప్రత్యేక అలంకారాలతో శివయ్య దర్శనం కల్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆయా ఆలయాల ప్రాంగణంలో సాయంత్రం కార్తీక దీపాలను వెలిగించారు.

◆ జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని రాజరాజేశ్వరీ సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా చంద్రమౌళీశ్వరస్వామి వారిని అలంకరించారు.

◆ గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో కాశీ విశ్వేశ్వరునికి జలాభిషేకం చేశారు. అనంతరం స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించారు. అలాగే షిర్డీసాయిబాబా, ఆంజనేయ స్వామి, గణపతి, అన్నపూర్ణాదేవికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

◆ టెలికామ్‌నగర్‌లోని సాయిదత్తగణపతి ఆలయంలో ,ఇందిరానగర్‌లోని ఇంటర్నేషనల్ శ్రీహనుమాన్ ధామ్ ఆశ్రమం ఆలయంలో స్వామి వారికి పాలాభిషేకం, జలాభిషేకం చేశారు.

◆ చందానగర్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి అలంకారంతో భక్తులకు దర్శనం కల్పించారు.

పటాన్‌చెరు జే.పీ కాలనీలో..

పటాన్‌చెరుటౌన్: పటాన్‌చెరు జే.పీ కాలనీలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయం, టోల్‌గేట్ సమీపంలోని శ్రీ రామలింగేశ్వర దేవస్థానంలో కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మామహేశ్వర దేవస్థానంలో స్వామివారికి భస్మాభిషేకం చేశారు.అదేవిధంగా శ్రీ రామలింగేశ్వర దేవస్థానంలో 108 కలశ పూజలు చేశారు. స్వామివారికి 12 రకాల హారతులు ఇచ్చారు.అనంతరం అన్నదానం చేశారు.

భక్తజన సంద్రంగా వీరభద్రస్వామి ఆలయం

జిన్నారం(పటాన్‌చెరు): కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. స్వామివారి సన్నిధిలో భక్తులు అభిషేకాలు, అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చనలు చేయించారు. కార్తీకమాసం కావటంతో మహిళలు దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఈఓ శశిధర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.


క్యూలైన్‌లో ఉన్న భక్తులు


వీరభద్రస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

నల్లగండ్లలో డిప్యూటీ కమిషనర్ పర్యటన

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డి సోమవారం పర్యటించారు. నల్లగండ్ల, లింగంపల్లి, గోపన్‌పల్లిలలో పలు కాలనీలు, రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రజనీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ చెత్తను ప్రతి ఒక్కరు స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని సూచించారు. ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా స్ట్రీట్ వెండర్స్, షాపుల నిర్వాహకులు డస్ట్‌బిన్స్‌ను తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయా వ్యాపార సముదాయాల వద్ద చెత్త వేస్తే వారు బాధ్యులవుతారని, చెత్త రోడ్డు మీద వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

చెత్తను రోడ్లపై వేయొద్దు

- వీధి వ్యాపారులు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకోవాలి
- వెస్ట్ జోనల్ కమిషనర్ బి.శ్రీనివాస్‌రెడ్డి


శానిటేషన్‌పై సమీక్ష నిర్వహిస్తున్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

గచ్చిబౌలి: వీధి వ్యాపారులు తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసుకోవాలని శేరిలింగంపల్లి వెస్ట్ జోనల్ కమిషనర్ బి.శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉప కమిషనర్ రంజిత్‌రెడ్డితో కలిసి శేరిలింగంపల్లి సర్కిల్ శానిటేషన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులతో పాటు షాపుల వద్ద డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ అధికారులకు సూచించారు. వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ రోడ్లపై చెత్త వేయడంతో దుర్గంధం వస్తుందన్నారు. ప్రధాన రోడ్లపై చెత్త కుప్పలు కనిపిస్తున్నాయని, వ్యాపార సంస్థలు విధిగా బిన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఐటీ కారిడార్‌లో వీధి వ్యాపారులు, హోటళ్లు ఎక్కువగా ఉండటంతో చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి సర్కిల్ ఏఎంఅండ్‌హెచ్ఓ నగేష్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సెమి క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ


వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్‌లోని చర్చిలో సెమి క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

‘చిన్న జంతువుల నిర్వహణ’పై వర్క్‌షాప్

పటాన్‌చెరు: ఎలుకలు, చుంచులు వంటి జంతువుల నిర్వహణ, వాటితో వ్యవహరించే తీరుపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో ఈ నెల 20, 21 తేదీలలో వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నారు.ల్యాబొరేటరీ యానిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (ఇండియా), ఐపీఏ స్టూడెంట్స్ ఫోరమ్‌తో కలిసి దీనిని ఏర్పాటు చేస్తున్నారు.బయో మెడికల్ పరిశోధనలో ఉపయోగించే చిన్న జంతువుల నిర్వహణ ప్రాథమిక పద్ధతులపై ఇందులో పాల్గొనే వారికి అవగాహన కల్పించడం ఈ వర్క్ షాప్ లక్ష్యం.అంతేగాక,జంతువుల లింగ నిర్ధారణ, నియంత్రణ వంటి నైపుణ్యాలను నేర్చుకునే వీలుంటుంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ డాక్టర్ ప్రకాష్‌బాబు ఫణితి ఈ వర్క్‌షాప్‌లో ముఖ్య అతిథిగా పాల్గొని 'క్యాన్సర్ చికిత్స కోసం ఔషధ ఆవిష్కరణలో ఆధునిక పోకడలు' అనే అంశంపై ప్రసంగిస్తారు.హైదరాబాద్ లోని సీసీఎంబీ శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ కుమార్, హైదరాబాద్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హరిశంకర్ ప్రధాన వక్తలుగా పాల్గొంటారు.ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనాలనే ఆసక్తిగల వ్యక్తులు తమ పేర్ల నమోదు, రుసుము వంటి మరిన్ని వివరాల కోసం డాక్టర్ వినయాసిని 9949123037లో సంప్రదించవచ్చు.

అధ్యాపకులు సులభ పద్ధతిలో బోధించాలి

- రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ సెక్రెటరీ స్వర్ణలత


విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ సెక్రెటరీ స్వర్ణలత

పటాన్‌చెరు టౌన్: విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ సెక్రెటరీ స్వర్ణలత సూచించారు. సోమవారం పటాన్‌చెరు మండలం ముత్తంగి ప్రభుత్వ పాఠశాల, రుద్రారం ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓ పీపీ రాథోడ్‌తో కలసి ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో చదివించడం, రాయించడం చేశారు. అనంతరం పాఠశాలకు వచ్చిన అక్షయపాత్ర భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్తీకమాస వన భోజనాలు


వన భోజనాల్లో ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ

హఫీజ్‌పేట్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలోని ఆరంభ టౌన్‌షిప్‌లో సోమవారం ఘనంగా కార్తీకమాస వన భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరయ్యారు. వన భోజన కార్యక్రమంలో కాలనీవాసులకు భోజనాలు వడ్డించారు. బీఆర్ఎస్ నాయకులు రాజు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, రమేష్, రవీంద్ర రాథోడ్, రాజేష్, సరిత, అరుణ శ్రీ, స్వాతి, విశాలాక్షి, మానసారెడ్డి, మౌలిక, నాగరాజు పాల్గొన్నారు.

మాట ఇచ్చాం.. నెరవేరుస్తున్నాం

శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్

హఫీజ్‌పేట్ : ఎన్నికల్లో ఇచ్చిన మాటను నెరవేరుస్తున్నామని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 6 గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం చందానగర్ బస్టాప్ నుంచి కార్పొరేటర్ పూజితగౌడ్, మహిళలతో కలిసి మిఠాయిలు పంచి మహిళలకు పథకాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రఘునందన్‌రెడ్డి, నల్ల సంజీవరెడ్డి, వీరేందర్‌గౌడ్, గఫూర్, యాదయ్య గౌడ్, ఖాన్, అధ్యక్షులు అలీ, నాయకులు జంగీర్, యాదగిరి, ఏకాంత్ గౌడ్, రాజన్, రవికుమార్, సురేష్, అనిత, సుధ, శాంత, సంగీత, కవిత, తన్వీర్ బేగం, లలిత తదితరులు పాల్గొన్నారు.


బస్సులో మహిళలకు మిఠాయి తినిపిస్తున్న కార్పొరేటర్ పూజిత గౌడ్

పటాన్‌చెరులో పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరు పట్టణంలో బహుజనుల యుద్ధవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కాంస్య విగ్రహాన్ని అతి త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని సాకి చెరువు కట్టపై విగ్రహ ఏర్పాటు స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సొంత నిధులతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అతి త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని తెలిపారు .కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధన్‌రాజ్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హరిహరక్షేత్రంలో కార్తీక పూజలు

మూసాపేట: భరత్‌నగర్ కాలనీలోని హరిహర క్షేత్రంలో సోమవారం కార్తీక పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు కృష్ణసూరి సమక్షంలో అభిషేకాలు, అర్చనలు, సామూహిక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. చివరి కార్తీక సోమవారం కావటంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

20 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమాన విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శని, ఆదివారాల్లో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్‌లో 20 మందిని పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన వాహన దారులను సోమవారం సంగారెడ్డి కోర్టులో హాజరు పర్చగా జడ్జి 20 మందికి ఒక్కొక్కరికీ రూ.2 వేల జరిమాన విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

16న సెమీ క్రిస్మస్ వేడుకలు

నిజాంపేట్: బాచుపల్లిలోని సాయినగర్‌లోని బేతనియ ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో ఈ నెల 16న సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పాస్టర్ సైమాన్ ఓ ప్రకటనలో తెలిపారు.ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాస్టర్ జాన్ పాల్ ,బేతనియ వ్యవస్థాపకులు పాస్టర్ నెహెమ్యాలు పాల్గొంటారని తెలిపారు.స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మెల్యే ప్రసాద్‌ను కలిసిన హోంగార్డుల అధ్యక్షుడు

రాయదుర్గం: రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా వికారాబాద్ శాసనసభ్యుడు ప్రసాద్‌ను ఎంపిక చేసిన నేపథ్యంలో సోమవారం సైబరాబాద్ హోంగార్డుల సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్ కలిశారు. నగరంలోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. హోంగార్డుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా చూడాలని కోరినట్లు అశోక్‌కుమార్ తెలిపారు.

షాపింగ్ కాంప్లెక్స్ పనుల పరిశీలన


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో రూ. 20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 160 దుకాణాల సముదాయం నిర్మాణ పనులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయితే.. ఇటు వ్యాపారస్తులకు అటు రైతులకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు.సకాలంలో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, మార్కెటింగ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆ బిరుదు ఇవ్వడం సంతోషంగా ఉంది



హీరోయిన్ అప్సరా రాణి

మాదాపూర్: మాదాపూర్‌లోని వి కన్వెన్షన్స్‌లో 'ఎంబీఎఫ్ '(మల్టీ బిజినెస్ ఫ్రాంచైజ్) మార్ట్ సోమవారం ప్రారంభమైంది. హీరోయిన్ అప్సరారాణి, 'బిగ్ బాస్' ఫేమ్ జస్వంత్ పడాల 'ఎంబీఎఫ్' మార్ట్‌ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా అప్సరా రాణి మాట్లాడుతూ నాకు మోస్ట్ గ్లామరస్ తెలుగు యాక్ట్రెస్ అని బిరుదు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం 'సీమాఫ్ గ్లోబల్' ఆధ్వర్యంలో ఓ ఫ్యాషన్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'ఎంబీఎఫ్' తెలుగు రాష్ట్రాల బిజినెస్ మెంటార్ శ్రీనివాస్ శరకడం, పిక్ పే ప్యాక్ బిజినెస్ హెడ్ పి.రాకేష్, 'హైదరాబాద్ ఈవెంట్స్' సందీప్ చారీ, ప్రముఖ వ్యాపారవేత్త ఎర్రమనేని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రకుంటను కాపాడండి

నిజాంపేట్: బాచుపల్లి మండలంలోని పలు ప్రాంతాల్లో వెలసిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నిజాంపేట్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.చెరువుల స్థలాలను ఆక్రమించి దర్జాగా బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే విధంగా ప్రగతినగర్ పరిధిలో ఉన్న ఎర్రకుంటను దర్జాగా కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్నా పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎర్రకుంట రెండెకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న కుంటలో సుమారు 2 వేల గజాలు ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారన్నారు.ఈ నిర్మాణానికి ఇరిగేషన్ అధికారులు సైతం అనుమతులు ఇవ్వడం విచారకరమన్నారు.ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి ఎర్రకుంటను కాపాడాలని కోరారు.

ఎమ్మెల్యే గాంధీకి అభినందనలు

గచ్చిబౌలి: ఎమ్మెల్యే గాంధీని సోమవారం ఆయన నివాసంలో కొండాపూర్ డివిజన్ పత్రికానగర్, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి డివిజన్, గోపన్‌పల్లి, ఎన్టీఆర్‌నగర్, మార్తాండనగర్‌కు చెందిన స్థానికులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేలా చేస్తామన్నారు.


ఎమ్మెల్యేగాంధీని కలిసి సన్మానించిన కాలనీలవాసులు

ఫోన్ పోయిందా.. ఆందోళన వద్దు

- 'సీఈఐఆర్ పోర్టల్'తో రికవరీ
- మార్చి నుంచి అమల్లోకి వచ్చిన సీఈఐఆర్ పోర్టల్
- జిల్లాలో ఇప్పటివరకు 2,770 ఫిర్యాదులు.
- ట్రేసింగ్‌లో 1104 ఫోన్‌లు, 343 రికవరీ


పటాన్‌చెరు టౌన్: సెల్‌ఫోన్ మనం నిత్యం వినియోగించే అద్భుతమైన సాధనం.ఫోన్‌తో కూర్చున్న చోట నుండి ఫుడ్ ఆర్డర్ చేసుకోవడం,నగదు పంపించడం ఏ పని నైనా సులువుగా చేసుకోగలుగుతున్నాం. మనిషి నిత్య జీవితంలో సెల్‌ఫోన్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ ఫోన్‌లను ఎవరైనా దొంగలించినా.. పొరపాటున పోగొట్టుకున్నా మళ్లీ అది దొరుకుతుందో, లేదో తెలియని పరిస్థితి ఉండేది.. కానీ ఆ రోజులు పోయాయి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్) పోర్టల్ సత్ఫలితాలను ఇస్తుంది. సంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 2,770 కేసులు నమోదు కాగా ట్రేసింగ్‌లో 1104 ఫోన్ లు ఉండగా, 343 రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని జిల్లా పోలీసులు పేర్కొన్నారు.

పోర్టల్ నమోదు ఇలా...

ఫోన్ చోరీ జరిగిన... పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. ముందు మీ సేవలో ఫోన్ పోగొట్టుకున్నట్టు ఐఎంఈఐ నెంబర్ ఆధారంగా అప్లై చేసుకోవాలి. అప్లై చేసిన అనంతరం మీసేవ వారు రసీదు ఇస్తారు. అనంతరం పోగొట్టుకున్న ఫోన్‌లో ఉన్న సిమ్ కోసం స్టోర్ కు వెళ్లి పాత నంబర్‌పై సిమ్ కార్డు తీసుకోవాలి.దీంతో ఫోన్‌లోని సిమ్ కార్డ్ ఆటోమేటిగ్గా బ్లాక్ అయిపోతుంది.అనంతరం డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ. సిఈఐఆర్. జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి.అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్ లేదా స్టోలెన్ మొబైల్ లింక్ కనిపిస్తుంది. దీనిపై క్లిక్ చేయాలి .పోగొట్టుకున్న ఫోన్ నంబర్, ఐఎంఈఐ నెంబర్లు, కంపెనీ పేరు, మోడల్ ,బిల్లు, ఆధార్ కార్డు, సమాచారం అప్ లోడ్ చేయాలి.ఓటీపీ కోసం మరో ఫోన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది.ఇది ఎంటర్ చేసిన అనంతరం మీ కొత్త సిమ్ రిక్వెస్ట్ ఐడి వస్తుంది. ఆ ఐడి ఆధారంగా కేసు స్టేటస్ తెలుసుకోవచ్చు. ఇలా ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా సీఈఐఆర్ పోర్టల్ సిబ్బంది ఆ ఫోన్‌ను బ్లాక్ చేసి పనిచేయకుండా చేస్తారు. ఆ ఫోన్ ఎవరికైనా దొరికితే అందులో వారు కొత్త సిమ్ వేసి వినియోగించుకోవడానికి ప్రయత్నిస్తే పనిచేయదు. బాధితుడి కొత్త సిమ్, పోలీసులకు మెసేజ్ రూపంలో సందేశం వస్తుంది. ఫోన్‌లో వేసిన నెంబర్ డిస్‌ప్లే అవుతుంది. మెసేజ్ రాగానే సదురు వ్యక్తికి, పోలీసులు ఫోన్ చేసి అది పోగొట్టుకున్న ఫోన్ అని తిరిగి ఇవ్వకుంటే కేసు నమోదు చేసే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తారు. దొరికిన వారు.. కొన్నవారు వెంటనే తిరిగి పంపించే అవకాశం ఉంటుంది. బాధితుడు చేతికి సెల్‌ఫోన్ అందగానే పోర్టల్‌లో అన్‌బ్లాక్ ఫౌండ్ మొబైల్ ఆప్షన్ లోకి వెళ్లి రిక్వెస్ట్‌ను తొలగించే అవకాశం కూడా ఉంటుంది. రిక్వెస్ట్ ఐడి ఫోన్ నెంబర్ నమోదు చేస్తే ఓటిపి వస్తుంది. అనంతరం ఆ ఫోన్‌ని అన్ లాక్ చేస్తారు. అలా దాన్ని తిరిగి వినియోగించుకునే అవకాశం ఉంటుంది.


బాధితుడికి ఫోన్ అందజేస్తున్న సీఐ లాలూనాయక్, డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి (ఫైల్)

తక్కువ ధరకు వస్తున్నాయని కొనవద్దు



సీఈఆర్ పోర్టల్ గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాం. ఎవరికైనా సెల్‌ఫోన్ దొరికితే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. తక్కువ ధరకు వస్తున్నాయని సెకండ్ హ్యాండ్ సెల్‌ఫోన్‌లు కొనుగోలు చేయకపోవడం ఉత్తమం. పోర్టల్ ఆధారంగా చోరీకి గురైన, పోగొట్టుకున్న ఫోన్‌లను సులభంగా రికవరీ చేస్తున్నాం.

–పటాన్‌చెరు ఇన్‌చార్జ్, డీఎస్పీ బాలాజీ